
రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు 8125972476
క్విక్ టుడే

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక



EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి సంపుటి : 3 సంచిక 89 సోమవారం 22 డిసెంబర్ 2025 | వెల : 3 రూ/.. పేజీలు - 8



## నిష్క్రియా ప్రభుత్వం తోలుతీస్తాం

ఇప్పటి దాకా కథ వేరు.. రేపటి నుంచి వేరు
రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నాశనం
ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతాం
గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు
నన్ను దూషించడం, అవమానించడమే కాంగ్రెస్ పని
తెలంగాణ భవన్‌లో మాజీ సీఎం కేసీఆర్




**హైదరాబాద్, డిసెంబర్21 (క్విక్ టుడే న్యూస్):** రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇకపై ఊరుకునేదే లేదని మాజీ సీఎం కేసీఆర్ తేల్చి చెప్పారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాళ్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలు తీస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ ఆదివారం సమావేశమై దిశా నిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం

మిగతా 2లో



## అసెంబ్లీలో చర్చకు రండి

జనవరి 2 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తాం
చేతనైతే చర్చలో పాల్గొనాలని కేసీఆర్‌కు రేవంత్ సవాల్
తెలంగాణ ప్రయోజనాలు కృష్ణానదిలో కలిపింది కేసీఆరే
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేసీఆర్, కేటీఆర్ 'అత్యాచారం'
కేసీఆర్ వ్యాఖ్యలపై విలేకరులతో ఇష్టాగోష్టిలో సీఎం కౌంటర్

### రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్

**హైదరాబాద్, డిసెంబర్21 (క్విక్ టుడే న్యూస్):** గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన 'ఎట్ హోమ్' కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మతో కలిసి

మిగతా 2లో

## మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో మహాయుతి హవా

సత్తా చాటిన అధికార పార్టీ కూటమి

**ముంబయి, డిసెంబర్21:** మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి హవా కొనసాగించింది. మొత్తం 288 నగర పరిషత్, పంచాయతీ స్థానాలకు వెలువడిన ఫలితాల్లో, బీజేపీ 129 స్థానాలు గెలుచుకుంది. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ నాయకత్వంలోని మహాయుతి కూటమి ఈ ఎన్నికల్లో స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చింది. ఈ విజయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేస్తూ

మిగతా 2లో





## బిగ్‌బాస్ బాస్ సీజన్ 9 విజేతగా కళ్యాణ్ పడాల

గట్టి పోటీ ఇచ్చిన తనూజ
విజేతకు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ, ట్రోఫీ అందజేత

**హైదరాబాద్, డిసెంబర్21 (క్విక్ టుడే న్యూస్):** రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 9 తెలుగు విజేతగా కళ్యాణ్ పడాల నిలిచారు. ఉత్కంఠ భరిత క్షణాల మధ్య జరిగిన గ్రాండ్ ఫినాలేలో హోస్ట్ అక్కినేని నాగార్జున చేతుల మీదుగా

మిగతా 2లో

## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, డిసెంబర్21:** దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ

మిగతా 2లో



## జనవరి 28 నుంచి మేడారం జాతర

మేడారం మహా జాతర 2026 పోస్టర్ ఆవిష్కరణ

2

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 22 డిసెంబర్ 2025 quicktodaynews.com 2



## రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బొల్లారం రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, పలువురు మంత్రులు, న్యాయమూర్తులు, పలువురు పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నగర ప్రముఖులు, త్రివిధ దళాలకు చెందిన అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జనవరి 28 నుంచి మేడారం జాతర

**హైదరాబాద్, డిసెంబర్21 (క్విక్ టుడే న్యూస్):**
మేడారం మహా జాతర 2026 పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అతిపెద్ద ఆదివాసీ ఆధ్యాత్మిక వేడుక మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ మహా జాతర 2026 జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో మహాయుతి హవా

"ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ఇది ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం" అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ, "ఈసారి ఎన్నికల్లో నా ప్రణాళికలను వివరించి విజయం వైపు పయనించినట్లు తెలిపారు. మరోవైపు, ప్రతిపక్ష కాంగ్రెస్, శివసేన (యూబీటీ) తమ ఓటమిని అంగీకరించాయి. మహాయుతి గెలుపునకు ఎన్నికల సంఘం సహకరించిందని ఆరోపించాయి.

## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు–2025'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేశారు. 'వీబీ–జీ రామ్ జీ'గా పిలిచే ఈ బిల్లు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి కల్పించే కనీస పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు.

# నిష్క్రియా ప్రభుత్వం తోలుతీస్తాం

చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది.. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు.



గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నాడు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులు కొనసాగించాలని స్పష్టం చేశారు. తనను దూషించడం, అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని మండిపడ్డారు కేసీఆర్. పంచాయితీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని..ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు కేసీఆర్. పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలయితే బీఆర్ఎస్ సత్తా ఇంకా తెలిసేదన్నారు. గర్వంతో ఎగిరెగిరిపడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు..పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు కేసీఆర్. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా ఇలాంటి అహంకారపూరిత హింస ప్రయత్నాలు చేయలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మనం ఎట్లా ప్రతిపక్షాలతో వ్యవహరించాలో నేర్పుతోందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడని వెల్లడించారు. కానీ అభివృద్ధి పేరిట ఇష్టానుసారం పునాదిరాళ్లు వేశారే కానీ, అభివృద్ధి మాట మరిచారని విమర్శించారు. ఆ పునాది రాళ్లన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఒక్క చుక్క నీరు కూడా పొలాల్లోకి పారలేదని, దాంతో పాలమూరు నుంచి ముంబైకి వలసలు పెరిగాయని వివరించారు. ఆనాడు తాను నిలదీయబట్టే చంద్రబాబు జూరాల ప్రాజెక్టు నిర్మించాడని కేసీఆర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఓ టీడీపీ ఎమ్మెల్యే బాంబులతో ఆర్డీఎస్ కాలువను పేల్చేశాడని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణకు పెద్ద శాపంలా మారిందని, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని కేసీఆర్ వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణ ఏర్పాటును అడ్డుకుందని తెలిపారు.

# అసెంబ్లీలో చర్చకు రండి

**జనవరి 2 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తాం**

**చేతనైతే చర్చలో పాల్గొనాలని కేసీఆర్‌కు రేవంత్ సవాల్**

**తెలంగాణ ప్రయోజనాలు కృష్ణానదిలో కలిపింది కేసీఆరే**

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేసీఆర్, కేటీఆర్ 'అత్యాచారం'**

**కేసీఆర్ వ్యాఖ్యలపై విలేకరులతో ఇష్టాగోష్టిలో సీఎం కౌంటర్**

**హైదరాబాద్, డిసెంబర్21 (క్విక్ టుడే న్యూస్):**
నీటి వాటాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించేందుకు జనవరి 2 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, ఈ సమావేశాలకు రండి.. చర్చిద్దామని మాజీ సీఎం కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కృష్ణా నదిలో కలిపేసింది కేసీఆరేనని మండిపడ్డారు. ఆదివారం ఆయన తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. బీఆర్ఎస్ అధినేతపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ ఒక 'కరుడుగట్టిన నేరగాడిలా' అబద్ధాలు ఆడుతున్నారని, ఆయన చేసిన పాపాల వల్లే పాలమూరు, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలు ఎడారిగా మారే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. చేతనైతే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు. "ఒకరోజు కృష్ణా జలాలు, మరో రోజు గోదావరిపై చర్చిద్దాం. అసెంబ్లీలో కేసీఆర్ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాది. ఆయన క్రియాశీల రాజకీయాల్లో ఉన్నారో లేదో సభకు వస్తేనే తెలుస్తుంది. ఆయన రాకుండా తన 'చెంచాల'ను పంపిస్తే వారితో చర్చించే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 36 శాతానికే (299 టీఎంసీలు) పరిమితం చేస్తూ సంతకం పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టులను గతంలో కేసీఆర్ సమర్థించిన తీరును రేవంత్ రెడ్డి తన ఫోన్‌లో వీడియోల ద్వారా ప్రదర్శించి చూపారు. పట్టిసీమను అభినందించడం, రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లమని చంద్రబాబుకు సలహాలు ఇవ్వడం వెనుక ఉన్న మర్మమేంటని నిలదీశారు. తెలంగాణకు మూతి దగ్గర అందాల్సిన నీళ్లను తోక దగ్గర (రాయలసీమ తర్వాత) తీసుకునేలా ఒప్పందం చేసుకున్నారని, కేవలం పైపులు, కాంట్రాక్టుల కమీషన్ల కోసమే రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. కృష్ణాపై ఉన్న 9 ప్రాజెక్టులను పదేళ్లలో ఒక్కటి కూడా పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేసీఆర్, కేటీఆర్ 'అత్యాచారం' చేశారని సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరినీ 'ఆర్థిక ఉగ్రవాదులు'గా అభివర్ణిస్తూ.. 12 శాతం వడ్డీకి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని శిథిలాల కుప్పగా మార్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ వడ్డీని 7.1 శాతానికి తగ్గించి, అప్పుల రీస్ట్రక్చరింగ్ ద్వారా ఏటా రూ.4 వేల కోట్లు ఆదా చేస్తోందని వివరించారు. అలాగే, కాళేశ్వరం వైఫల్యాలపై సీబీఐ విచారణకు కేంద్రం సహకరించకపోవడాన్ని బట్టి చూస్తే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందని స్పష్టమవుతోందని అన్నారు.